# గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ (APERC) సమక్షములో

ఇంటి నెం. 11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, లక్డీకపూల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500004.

## బహిరంగ ప్రకటన

1. ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా విద్యుత్ సరఫరా నిమిత్తం లైసెన్స్ (నెం. 1/2000) కలిగియున్న రాష్ట్ర ప్రభుత్వ సంస్థ, ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎ.పి. ట్రాన్స్‌కో)మూడవ నియంత్రణ కాలానికై అనగా 2014-15 నుండి 2018-19 ఆర్థిక సంవత్సరములకుగాను సమగ్ర ఆదాయ అవశ్యకత సమాచారాన్ని (ఎ.ఆర్.ఆర్.) టారిఫ్ ప్రతిపాదనలను మరియు బహుళ వార్షిక టారిఫ్ వివరాల పరిధులతో కూడిన విద్యుత్ సరఫరా వ్యాపారము మరియు రాష్ట్ర లోడ్ డిస్పాచ్ కేంద్ర నిర్వహణ నిమిత్తం ఛార్జీల అనుమతి కోసం దరఖాస్తును ఎ.పి.ఇ.ఆర్.సి. జారీచేసిన రెగ్యులేషన్ నెం. 5/2005 (విద్యుత్ సరఫరా ఛార్జీల నిర్ణయానికై షరతులు మరియు నిబంధనలు) మరియు రెగ్యులేషన్ నెం. 1/2006 (ఎస్.ఎల్.డి.సి. కొరకు వార్షిక రుసుము మరియు ఛార్జీల వసూలు నిమిత్తం) నియమాలను అనుసరించి 30-11-2013 తేదీన ఎ.పి.ఇ.ఆర్.సి. వారికి సమర్పించడమైనది. ఈ ఫైలింగ్స్‌ను గౌరవనీయులైన కమీషన్ వారిచే ఓ.పి. నెం. 62/2013 (ట్రాన్స్‌మిషన్ బిజినెస్) మరియు నెం. 61/2013 (ఎస్.ఎల్.డి.సి. ఛార్జీలు) క్రింద నమోదు చేయబడినవి.
2. పైన 1వ పేరాలో తెలిపిన దరఖాస్తు మరియు ఫైలింగ్స్ కాపీలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (Planning, RAC & Reforms) వారి కార్యాలయం, రూం నెం. 149, ఎ-బ్లాక్, విద్యుత్ సౌధ, ఖైరతాబాద్, హైదరాబాద్-500082 నందు మరియు విశాఖపట్నం, విజయవాడ, కడప, హైదరాబాద్, వరంగల్‌లలోని చీఫ్ ఇంజనీర్స్ (TL & SS) వారి కార్యాలయాలలో మరియు నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్, నెల్లూరు, రాజమండ్రి, కర్నూలు, మహబూబ్‌నగర్, సంగారెడ్డిలలోని సూపరింటెండింగ్ ఇంజనీర్స్ (TL & SS) వారి కార్యాలయాలలో మరియు బూడిదంపాడు, నిర్మల్, గుంటూరు, ఒంగోలు, గరివిడి, నిడదవోలు, అనంతపూర్, చిత్తూరులలోని డివిజనల్ ఇంజనీర్స్ (TL & SS) వారి కార్యాలయాలలో ట్రాన్స్‌కో ఫైలింగ్స్ కొరకు రూ. 150/- మరియు ఎస్.ఎల్.డి.సి.ఫైలింగ్స్ కొరకు రూ. 50/- చెల్లించి, పైన తెలిపిన కార్యాలయాల నుండి ఈ ఫైలింగ్స్ ప్రతులను 04 డిసెంబర్, 2013 నుండి పొందవచ్చును. టారిఫ్ ఫైలింగ్స్ మరియు ఎ.ఆర్.ఆర్. యొక్క సంగ్రహాన్ని కూడా ఇంగ్లీష్ లేదా తెలుగు భాషలలో వేర్వేరుగా ఒక్కొక్కదానికి రూ. 10/- చెల్లించి పొందవచ్చును.
3. ఆసక్తి గల వ్యక్తులు ఏవేని పైన తెలిపిన కార్యాలయాలలో, కార్యాలయవేళల్లో ఉచితంగా పైన తెలిపిన ఎ.ఆర్.ఆర్. మరియు టారిఫ్ ప్రతిపాదనలను తనిఖీ /పరిశీలించి మరియు అవసరమైన సమాచారాన్ని నోట్ చేసుకోవచ్చును. ఈ ప్రతిపాదనలు ఎపిట్రాన్స్‌కో వెబ్‌సైట్ **www.aptransco.gov.in** నందు మరియు గౌ॥ రెగ్యులేటరీ కమీషన్ వెబ్‌సైట్ **www.aperc.gov.in** నందు కూడా లభ్యమగును.
4. ట్రాన్స్‌మిషన్ బిజినెస్ మరియు ఎస్.ఎల్.డి.సి. యాక్టివిటి నిమిత్తం మూడవ నియంత్రణ కాలానికి అనగా 2014-15 నుండి 2018-19 ఆర్థిక సంవత్సరములకుగాను ప్రతిపాదించబడిన ఛార్జీలు మరియు మల్టీ ఇయర్ ఫ్రేమ్ వర్క్ యొక్క సంగ్రహం షెడ్యూలు I & II లో సూచించబడినవి.
5. ఎ.పి.ట్రాన్స్‌కోచే ప్రతిపాదించబడిన టారిఫ్/ఛార్జీలపై ఆక్షేపణలు/సూచనలు ఏమైనా ఉన్నచో వాటికి మద్దతు మెటీరియల్‌ను జతపరిచి, సెక్రటరీ, ఎ.పి.ఇ.ఆర్.సి. వారికి పైన పేర్కొన్న చిరునామాకు స్వయంగా లేదా రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా 03 జనవరి 2014న లేదా ఆలోగా వారికి చేరునట్లు దాఖలు చేయవచ్చును. సదరు అభ్యంతరాల ప్రతులను ఎ.పి.ట్రాన్స్‌కో యొక్క కార్పొరేట్ ఆఫీస్‌లోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (Planning, RAC & Reforms) వారి కార్యాలయం, రూం నెం. 149, ఎ-బ్లాక్, విద్యుత్ సౌధ, ఖైరతాబాద్, హైదరాబాద్-500082 నకు పంపుతూ, అట్లు పంపిన రుజువును సెక్రటరీ, ఎ.పి.ఇ.ఆర్.సి. వారికి పంపబడిన అభ్యంతరాలకు జతచేయవలెను. ఆక్షేపణలు/సూచనలపై తగు విధంగా సంతకం చేసి, ఆక్షేపణలు/సూచనలు పంపే వ్యక్తి (వ్యక్తుల) యొక్క పూర్తి పేరు, తపాలా చిరునామా, మొబైల్/ఫోన్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి తప్పనిసరిగా పేర్కొనవలెను. ఆక్షేపణలు/సూచనలను ఏదేని ఆర్గనైజేషన్ లేదా ఏదేని కేటగిరీ లేదా వినియోగదారుల తరపున దాఖలు చేయుచున్న పక్షంలో, ఆ విషయాన్ని పేర్కొనవలెను. ఆక్షేపణదారు, స్వయంగా విచారణకు హాజరుకాదలచుకున్నట్లయితే, ఆ విషయాన్ని కూడా స్పష్టంగా పేర్కొనవలెను.
6. ఈ ప్రకటనకు ప్రతిస్పందనగా అందిన ఆక్షేపణలు/సూచనలను పరిశీలించిన అనంతరం, గౌరవనీయ కమీషన్, తగినవని భావించిన పక్షంలో వాటి తాలూకూ వ్యక్తులను ఆహ్వానించి, విచారణలను నిర్వహిస్తుంది.
7. ప్రజల అభ్యర్థనల కోసం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్, **తేది 21.01.2014 (మంగళవారం) ఉ॥ 10.30 గం॥లకు** సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఖచ్చితమైన వేదిక/ప్రాంగణం ప్రజల ఉపయోగార్థం వెబ్‌సైట్ **www.aperc.gov.in** లో నిర్ణయించిన తేదీకి వారం రోజుల ముందుగా వుంచడం జరుగుతుంది.

తేది: 03-12-2013
స్థలం: హైదరాబాద్

**ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్**
**ఎ.పి. ట్రాన్స్‌కో**

## షెడ్యూలు-1
## ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్
### 2014 -15 నుండి 2018-19 సంవత్సరముల కొరకు ఎ.పి. ట్రాన్స్‌కో యొక్క ట్రాన్స్‌మిషన్ బిజినెస్ నిమిత్తం ప్రతిపాదిత టారిఫ్

**ఎ.ఆర్.ఆర్. / ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు**

| క్రసం. | వివరాలు | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 |
|---|---|---|---|---|---|---|
| **A) ఎ.ఆర్.ఆర్. / ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు** | | | | | | |
| 1) | ఎగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ - ట్రాన్స్‌మిషన్ (రూ. కోట్లలో) | 1834 | 2756 | 3751 | 4248 | 4668 |
| 2) | ఒప్పంద సామర్థ్యం * (MW) | 17375 | 19393 | 21650 | 24172 | 27012 |
| 3) | ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు (రూ. /kW /నెలకు) | 87.95 | 118.44 | 144.39 | 146.47 | 144.00 |
| **B) ట్రాన్స్‌మిషన్ లాస్ రిడక్షన్ ట్రాజెక్టరీ:** | | | | | | |
| 1) | ట్రాన్స్‌మిషన్ నష్టాలు (%) | 4.15 +/- 0.3 | 4.10 +/- 0.3 | 4.05 +/- 0.3 | 4.00 +/- 0.3 | 3.95 +/- 0.3 |
| **C) మూలధన పెట్టుబడులు** | | | | | | |
| 1) | మూలధన పెట్టుబడులు (రూ. కోట్లలో) | 4509 | 4705 | 2430 | 1246 | 1071 |

* పైన పేర్కొన్న ఒప్పంద సామర్థ్యంలో ఓపెన్ యాక్సెస్ వినియోగదారుల డిమాండ్‌ను చేర్చడం జరిగింది.

## షెడ్యూలు-2
## ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్
### 2014 -15 నుండి 2018-19 సంవత్సరముల కొరకు ఎ.పి. ట్రాన్స్‌కో యొక్క ఎస్.ఎల్.డి.సి. యాక్టివిటీ కొరకు ప్రతిపాదిత టారిఫ్

| క్రసం. | వివరాలు | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 |
|---|---|---|---|---|---|---|
| **A) ఎ.ఆర్.ఆర్./ఎస్.ఎల్.డి.సి. ఛార్జీలు** | | | | | | |
| 1) | ఎగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ - ఎస్.ఎల్.డి.సి (రూ. కోట్లలో) | 86 | 101 | 123 | 148 | 176 |
| 2) | ఉత్పాదన సామర్థ్యం (MW) | 21760 | 24132 | 25553 | 26675 | 27782 |
| 3) | ఆపరేటింగ్ ఛార్జీలు (రూ. /MW / నెలకు) | 2783 | 2927 | 3383 | 3950 | 4615 |
| 4) | వార్షిక ఫీజు (రూ. /MW / సంవత్సరానికి) | 6199 | 6721 | 7389 | 8069 | 7804 |
| **B) మూలధన పెట్టుబడులు** | | | | | | |
| 1) | మూలధన పెట్టుబడులు (రూ. కోట్లలో) | 42.04 | 15.63 | 15.24 | 15.15 | 0.88 |

ఆర్.ఓ. నెం. 72/13